d) ఎందుకనగా మిగతా సేవకులు కూడా దీనివల్ల ప్రభావితం కావచ్చు.

e) నీవు ఇప్పుడు తీసుకుంటున్నటువంటి ప్రవర్తన అనగా నమ్మకత్వం, యధార్థత, నిజాయితీ మరియు మొ॥ గుణ లక్షణాలను నీకు నీవే అనువర్తింపజేసుకుని, ఈ లేఖలు ద్వారా నీకు నీవే తీర్పు తీర్చుకొనినచో ఈ విషయము ఆ యొక్క ప్రారంభ సమయంలోనే అది పరిష్కారమై ఉండేది గదా (నేను నీకు వివాద పరిష్కార లేఖలు వ్రాసినప్పటికే).

4)

a) ఈ యొక్క తగాదాలలో జరిగిన అతి గొప్ప నేరము ఏమనగా నీ కుమార్తె అయిన షీబ e-mail ID తో, ఆమె యొక్క పేరుతో నాకు ఒక మెయిల్ వచ్చినది అయితే ఆ లేఖలో నీ ప్రమేయం ఏమీ లేదు అని చెప్పి ఆ తర్వాత ఒప్పుకున్నావు గదా!

b) నేను ఆ లేఖను ఎందుకు సంశయించాను అనగా ఆ లేఖ వ్రాసే విధానము మరియు స్వభావాన్ని బట్టే నేను అనుమానించాను. అయితే దానిని నేను ప్రశ్నించిన తర్వాతనే నీవు ఒప్పుకున్నావు.

c) అయితే నీవు ఎంతో నిజాయితీ పరుడవని నీవు చెప్పావు. ఒకవేళ నీవు నిజాయితీ పరుడవుకానిచో ఆ విషయాలను నాకు చెప్తావని కూడా చెప్పావు. అయితే ఆ మాటలతో విభేదిస్తున్నాను. దానిని గూర్చి నీవు నేను నీకు ప్రశ్నించి ఛాలెంజ్ చేయనిచో ఎన్నడూ చెప్పనే చెప్పవు. ఇది నీ యొక్క మహాగొప్ప మోసం మరియు అబద్ధం. కావున ఈ విషయాలను బట్టి **నిన్ను నమ్మటానికి అనుమానంగా ఉంది** ఆ యొక్క లేఖను ఎవరు వ్రాసారో నేను నీకు ఆధారం కూడా చూపించాను. నిద్రిస్తున్న కుక్కలను నిద్రపోనివ్వు.

5)

a) నేను నా యొక్క పూర్వపు లేఖలో చెప్పిన విధముగా నేను కూడా బహిరంగ దిద్దుబాటుకు సిద్ధముగానున్నాను మరియు సవాలుకి, పోరాటానికి సిద్ధముగానున్నాను. మరియు **ఈ విషయములో నేను ఎక్కడ తప్పుచేసినచో మారుమనస్సు పొందడానికి కూడా సిద్ధముగానున్నాను** అయితే ఈ విషయం నీ స్వంత లేఖ ద్వారా మరి ఎక్కువగా కన్పిస్తున్నది.

b) అయితే సాక్ష్యులు యొక్క సాక్ష్యం ప్రకారముగా, టెలిఫోన్ సంభాషణలు ప్రకారముగా మరియు కోయంబత్తూరు సభల యొక్క రికార్డులు ప్రకారముగా నేను నీకు దీనముగా చెప్పుచున్నదేమనగా నీవు నీతిమంతుడవు అని నేను చెప్పలేను మరియు నేను వ్రాసిన నా యొక్క తీర్పు లేఖకు నా చిట్టచివర నిర్ణయానికి నిన్ను నీవు రక్షించుకునే లేఖలో భాగంగా నా లేఖకు మరల సవరణలు చేయలేను.

c) నేను దేవుని ఆత్మ ద్వారా మరియు ఇతరుల యొక్క సాక్ష్యాధారాలు ద్వారా నీ విషయంలో వివేచించినదేమగా ఈ జీవితంలో మహాగొప్ప అపరాధములు కలిగియున్నావు. **అవేవనగా కోపం, ఉద్రేకము, మరియు అహంభావము మరియు వేగంగా తీర్పు తీర్చటం మొ॥ వాటిని కలిగి ఉంటూ నీవు ఒక సేవకునిగా అర్హునివి కాలేవు మరియు పరిశుద్ధాత్మ గురుతును మరియు కుమ్మరింపును పొందుకొనలేవు.**

6)

a) ప్రభువు యొక్క వాక్యమునకు అనగా మీరు సంతోషించి ఆనందించుడి అనే వాక్యమునకు నీవు సంపూర్ణముగా లోబడుటలో విఫలమయ్యావు.

b) కావున ''ఇండియన్ షెపర్డ్'' గా నిన్ను పిలవటం మానేసిన సేవకులను మరియు పరిశుద్ధులను నేను ఖండించలేను. ఎందుకంటే <u>నీవు ఆ యొక్క గౌరవాన్ని మరియు ఆ యొక్క గొప్ప కార్యాలయమును మరియు నియామకమును నీకు నీవే నాశనం చేసుకొన్నావు.</u>

c) సమస్త సేవకులందరూ నిన్ను వారి యొక్క వేదిక నొద్దకు పిలుచుటకు నేను స్వేచ్ఛను ఇస్తున్నాను. (వారు ప్రభువు చేత నడిపింపబడినచో).

d) నీవు సంఘముల మధ్య మరియు కొన్ని ప్రాముఖ్యమైన **సమస్యల విషయంలో వాటిని వ్యవహరించుటకు నీకు**

**దేవుడు అటువంటి సమర్థతను ఇవ్వలేదని, అట్టి వరాన్ని నీవు కలిగిలేవని నీ జీవితం ద్వారా నీకు నీవే నిరూపించుకున్నావు.** నీ యొక్క శరీర ఉద్రేకానికి, అహంకారం, అపరాధముల మూలంగా మరియు ఆగ్రహ జ్వాలలకు బలియై ఎన్ని ఆత్మలు సరైన త్రోవలో నుండి తప్పిపోయినవో కదా? కేవలం నిత్యత్వంలోనికి వెళ్లినపుడు మాత్రమే ఆ విషయాలు బయలుపడతాయి.

ఇప్పుడు నా యొక్క మనస్సు వెనుకకు వెళ్లుచున్నది. గతంలో నీతో లేచిన వివిధ రకాలైన పోరాటములు మొ॥ వాటికి నీ యొక్క మాటలనే నేను నమ్మి, నీ యొక్క ప్రతివాదులు పక్షముగా నేను మాట్లాడక నీవే నీతిమంతుడవని తీర్పు ఇచ్చాను. సహో॥ నేసాన్, సాల్మన్‌ల యొక్క రక్షణను నీ చేతులలో నుండి నేను బయటకు లాగుచున్నాను మరియు వారిని నీవు ముక్కలు ముక్కలుగా చేయాలనుకున్నావు. ఇవన్నియూ నీ యొక్క బలహీనతల మూలముగా జరిగినవి అయితే నీ బలహీనతలన్నిటి గూర్చి దీనముగా మారుమనస్సు పొంది ఒప్పుకున్నావు గనుక సమస్త భారతదేశం మొత్తం ఐక్యమైనది. కావున నేను నమ్ముచున్నదేమనగా అదే రకమైన ఫలాలను ఫలించాలని నీ నుండి ఆశిస్తున్నాను. అప్పుడు మాత్రమే నీవు సత్యాన్ని మరియు ప్రేమను కలిగియున్నావని నిరూపణ అగును.

7)

a) చిట్టచివరిగా నీ యొక్క టెలిఫోన్ సంభాషణల సాక్ష్యాలతో పాస్టర్ నేసాన్ గారు నీకు వ్రాసిన లేఖను బట్టి నిన్ను నీవు రక్షించుకోవటం కోసం నాకు వ్రాసిన లేఖ తప్పు, అబద్ధం అని తేలిపోయినది. నిన్ను గూర్చిన సాక్ష్యాధారాలతో ఆయన నిన్ను ఎత్తిచూపుతూ నీవు చాలా అబద్ధాలు చెప్పుచూ ఉన్నావని మరియు నీవు అబద్ధము, ద్వేషము, పగ, కక్ష, అసూయ మొ॥ లేకుండగానే ఒక విశ్వానీయమైన సేవకునిగా నాతో నీవు సంబంధం కలిగియున్నట్లుగా లేఖలా వ్రాస్తూ వచ్చావు.

b) దీనిని తిరస్కరించుట కూడా వ్యర్థము. సహో॥ నేసాన్ గారు చూపించిన సాక్ష్యాధారాలు తప్పు అని నీవు నిరూపించలేవు. అవి నమ్మకమైనవి మరియు నిజాలు మరియు ఆ విషయంలో తప్పించుకోవటానికి కూడా నీకు అవకాశం లేదు. ఆయన చెప్పిన దానికి వ్యతిరేకముగా నీవు ఏది చెప్పినా అది ఒక విభిన్నమైన విషయమే అవుతుంది. ఒకవేళ అతడు తప్పు అయినచో ఆ విషయాలన్నీ మేము అతనితో ప్రత్యేకముగా వ్యవహరించి సరిచేస్తాము. అయితే అతని యొక్క మిగతా విషయాలతో కలిపిఈ విషయాన్ని సమ్మిళితం చేయవద్దు. అలా చేయటం మూలముగా నిజమైన తగాదాను మనము దారి మళ్లించటమే అవుతుంది గదా! కావున ఆ విషయంలో నేను ఏ సాకు చెప్పకుండగానే ప్రత్యేకంగా ఉండదలచుకున్నాను అయితే చాలా సంవత్సరాలుగా అనేక రకమైన విషయాలను గూర్చి నీవు నాతో అనుకూలంగా వ్యవహరిస్తూ నీవు చెప్పుచున్నది సత్యమేగాని **అబద్ధం ఆడుటలేదని నన్ను నమ్మించావు**. నీవు రక్షించుకొనుటకు నాకు వ్రాసిన లేఖ విషయంలో అబద్ధాలు వ్రాసి పిమ్మట మారుమనస్సు పొంది చాలా బాగా వ్యవహరించావు. ఎందుకనగా నీవు వ్రాసినదంతా అబద్ధమని తర్వాత నీకు నీవుగానే ఒప్పుకొన్నావు. కావున నేసాన్ నీగూర్చి వ్రాసిన లేఖ సత్యం మరియు నిజమైనదని నీ ఒప్పుకోలు ద్వారా తర్వాత తెలియవచ్చినది. ఎందుకనగా నీ రక్షణ లేఖ (Defense Letter)లో చాలా ప్రాముఖ్యమైన విషయాలను మరియు నీవు చెప్పిన అనేకమైన అబద్ధాలను ఒప్పుకొనలేకపోయావు. కావున సహో॥ నేషన్ గారి యొక్క ఉత్తరమును వ్యతిరేకించుటకు కారణమేమియూ లేదు. ఎందుకనగా ఒక అబద్ధికునిగా పిలువబడుటకు ఆ యొక్క నిజాన్ని ఒప్పుకొనుట నీకెంతో కష్టతరమైనది అయితే నీ యొక్క రక్షణ లేఖకు పేరు పెట్టడానికి ఈ పేరు తప్ప వేరొక పేరు లేదు (అబద్ధపు లేఖ). ఇంకొక విషయమును కూడా నేను నిరూపిస్తాను అదేమనగా నీవు నాతో సవాలు చేస్తూ నిన్ను తప్పు అని నిరూపించమని నాకు చెప్తూ సభల యొక్క రికార్డులను నీవు నాకు పంపిస్తానని చెప్పావు అయితే కొన్ని విషయాలు అనగా నీ యొక్క మాటలు వీడియో కేమెరాలలో రికార్డు అయినట్లుగా నీకు తెలియదు.

కావున ఈ విషయమును మనము వినయముగా ముగించెదము మరియు మరియొక మారుమనస్సు కొరకు ఎదురుచూచెదము. అప్పుడు అంతా సవ్యముగా ఉంటుంది. అయితే ఒక విషయము నీవు తెలుసుకో, అదేమనగా నిన్ను నాశనం చేయుట నా ఉద్దేశం కాదు. మరియు నా నుండి నిన్ను దూరముగా త్రోసివేయుట నా ఉద్దేశం కాదు లేక E.O.D.H పరిచర్య నుండి తోసివేయుట నా ఉద్దేశం కాదు గానీ నీ యొక్క ఆత్మను సరిచేయుటయే నా ఉద్దేశ్యం. అయితే నీవు చేయుచున్నదంతా ఏమిటంటే నా మీద చాలా కోపముతోనున్నావు. మరియు నీ యొక్క అబద్ధములు తారాస్థాయికి చేరినవి.

అవన్నియూ నేషన్ యొక్క ఉత్తరము ద్వారా నిరూపించబడినవి. మరియు నీకు విరుద్ధముగా అనేకమంది సాక్ష్యం చెప్పుచున్నారు, నోటిమాటలు ద్వారా మరియు లేఖల ద్వారా అయితే మరికొంతమంది నీ యెడల జాలికలిగియున్నారు మరియు నీవు కలిగియున్న గొప్ప బిరుదును గూర్చి అలాగే గర్వమును గూర్చి కూడా భయపడుచున్నారు.

నీవు ఆ యొక్క భయంకరమైన, అబద్ధపు, మోసపూరితమైన దెయ్యపు ఆత్మ నుండి విడుదల పొందనిచో రాబోవుచున్న గురుతును నీవు పొందుకొనజాలవు. అయితే నీవు సహో॥ బరోజ్ మరియు తన కుటుంబముతో **ఎంతో అహంకారముతో వ్యవహరించినరీతిగా నేను నీతో వ్యవహరించుటలేదు. దయచేసి మీ యొక్క నూతనజన్మను పరిశీలించుకొనండి. ఎందుకనగా మీరు ఫలిస్తున్న ఫలాలు, మనుష్య కుమారుని ప్రత్యక్షతను కలిగియున్న వ్యక్తి ఫలించలేడు.** దయచేసి ఒక విషయము తెలుసుకొనండి అదేమనగా నా యొక్క మొట్టమొదటి లేఖను పొందుకున్నవారందరికీ దీనిని కూడా పంపించదలచుకున్నాను. ఎందుకనగా నీ యొక్క బహిరంగ తిట్లు, గొడవలను గూర్చి నీతిమంతునిగా తీర్చుకొనుచూ నీకు నీవుగా వ్రాసిన లేఖ మరియు దానికి సంబంధించిన రహస్యాలు భవిష్యత్తులో అందరికీ తెలియాలి గనుక నేను పంపిస్తున్నాను. మరియు దీనికి తోడుగా నేసాన్ యొక్క సాక్ష్యాధారపు ఉత్తరము కూడా జతచేయుచున్నాను. ఎందుకనగా నీ అబద్ధపు రక్షణ లేఖకు అది ఒక తృణీకరించలేని ఆధారమైయున్నది.

నేను ఇచ్చట, ఇపుడు ఈ నా యొక్క చిట్టచివరి లేఖను చదువుచున్నదవారందరికీ చెప్పుచున్నదేమనగా సహో॥ వాట్సన్ గారు చేసిన తిట్లు, గొడవలను గూర్చి అతడు నాకు ఒక మారుమనస్సు లేఖను వ్రాసాడు. ఎందుకనగా గతంలో నాతో ఆయన చేసిన సమస్త వాదనలను మరియు సవాలులు అవన్నియూ పనికిమాలినవిగా కూడా ఒప్పుకున్నాడు. కావున ఇది ఎంతో అభినందనీయం మరియు సత్యాన్ని ప్రేమించే వ్యక్తి యొక్క స్వపరిశీలనైయున్నది. కావున ఇచ్చట ఈ రీతిగా నేను ఆయనకు ఇంకొక అవకాశము ఇస్తున్నాను అదేమనగా ఇప్పుడు నేను వ్రాస్తు ఈ లేఖకు ఆయన గతంలో వ్రాసిన లేఖను జోడించవలసినదిగా కోరుచున్నాను. ఇదియును గాక ఈ నా లేఖతో కూడా ఆయన నాకు వ్రాసిన చిట్టచివరి లేఖను కూడా జతచేస్తున్నాను. **ఎందుకనగా నేను నిజాయితీగా ఉండుట కొరకు ఈ నా ఉత్తరము ఆయనను నాశనం చేయుటకు కాదు గానీ ఆ యొక్క బలహీనతలను బయలుపరచటానికే.** ఎందుకనగా ఆయన యొక్క బలహీనతలన్నియూ భారత ప్రజల కొరకు ఆయనకు ఇవ్వబడిన మహాగొప్ప నియామకమైన **భారతీయ కాపరి (ఇండియన్ షెపర్డ్) అనేదానిని నాశనం చేసినది.** దేవుడు నిన్ను దీవించును గాక. సహోదర ప్రేమ మన మధ్య ఇకముందును కూడా కొనసాగును గాక. ఆమేన్!

**-క్రీస్తునిమిత్తం నీ యొక్క దాసుడు... డాల్టన్ బ్రూస్**

## డాల్టన్ బ్రూస్ గారు, సహో॥ రోనాల్డ్ వాట్సన్ గారికి 30-12-2013న వ్రాసిన లేఖ

**సహో వాట్సన్ గారికి** వందనాలు (శుభాకాంక్షలు) మీరు మరియు మీ కుటుంబమంతా క్షేమమని తలస్తున్నాను. మరియు మీతోనున్న సహోదరులంతా. నేను ఈ తేదీకి ముందుగా నీకు ఎందుకు లేఖ వ్రాయలేదనగా, నీవు సభలలోవున్నావు గనుక మరియు నిన్ను సభల మధ్యలో కలవరపెట్టదలచుకోక ఇప్పుడు వ్రాస్తున్నాను. ఎందుకనగా ఇప్పుడు నీ సభలు ముగిసినవని నమ్ముచున్నాను. మరియు నేను లేఖ పంపెదనని నీకు వాగ్దానం చేసిన రీతిగా ఆ విషయంను గూర్చి మీరు బాగా ఇప్పుడు ఆలోచించండి. ఎందుకనగా మీకు ఇప్పుడు బాగా సమయం వుంది గనుక! కావున ఇప్పుడు ఆ లేఖను నేను పంపిస్తున్నాను. దీనిని మీరు ప్రార్థనా పూర్వకంగా బాగా చదువుతారని ఆశిస్తున్నాను. చదివిన తర్వాత మీ సమయానుకూలతను బట్టి నాకు ప్రతిస్పందించి, ప్రత్యుత్తరమియ్యండి.

**దేవుడు మిమ్మును దీవించును గాక!... డాల్టన్ బ్రూస్**

# వాట్సన్ గారికి డాల్టన్ బ్రూస్ గారు వ్రాసి పంపిన Counselling లేఖ

## Sub: నీవు తప్పక తిరిగి జన్మించవలెను

### సహోదరులు వాట్సన్ గారికి వందనములు మరియు సమాధానము కలుగును గాక!

నేను మీకు ఇది వరకే చెప్పెదనెనని వాగ్దానము చేసిన రీతిగా అనగా ప్రభువు యొక్క నడిపింపు ప్రకారముగా మీ రక్షణకు సంబంధించిన విషయములను గూర్చి ఇప్పుడు నేను మాట్లాడుచున్నాను. అయితే దయచేసి మీరు ఒక విషయమును అర్థముచేసుకొనండి అదేమనగా నేను ఇప్పుడు మీకు వ్రాస్తున్ననుటువంటి ఈ లేఖ అనేది ఈ మధ్య కాలములో జరిగినటువంటి కొన్ని విషయాలను లేక తగాదాలను ఆధారము చేసుకొని అనగా నీకును మరియు సహోదరుడు ఫ్రాన్సిస్‌కు మరియు నీకును, నీసా కుమారుకును జరిగిన తగాదాలను ఆధారము చేసుకొని మాత్రం ఈ లేఖను నేను వ్రాయటము లేదు అని నీవు తెలుసుకొనవలెను. ఎందుకనగా ఆ తగాదాలను నేను ప్రక్కన పెట్టాను వాటిని పున:పరిశీలిస్తున్నాను. మరియు ఈ నా లేఖ అనేది నీవు నాకు వ్రాసిన పరిచర్య కొరకు రాజీనామా లేఖ కొరకు స్వతంత్ర పరిచర్యను కోరుచూ నీవు నాకు వ్రాసిన లేఖకు సమాధానము కూడా కాదు. అయితే నేను ఇప్పుడు మీకు వ్రాస్తున్న ఈ లేఖ యొక్క ఉద్దేశ్యమేమనగా మీరు ఒక సేవకులు మరియు **ప్రభువు యొక్క ప్రేమలో మిమ్మును నేను ప్రేమిస్తున్నాను మరియు మిమ్మును గౌరవిస్తూ వ్రాస్తున్నాను.** అయితే నా ఈ లేఖ మిమ్ములను అభ్యంతర పరచవచ్చు అయినప్పటికీ ఇది సత్యమైయున్నది. దయచేసి నా ఈ లేఖను మీకు నేను చేసే గద్దింపుగా లేక మిమ్ములను తక్కువగా చూస్తూన్నానని తలంచవద్దు. ఈ లేఖను నేను మీకు వ్రాయుటలో ముఖ్య ఉద్దేశ్యమేమనగా నీ కొరకు మరియు నీ కుటుంబము కొరకు మరియు **నీవు నడిపిస్తున్నటువంటి సహోదరులందరినీ ప్రేమించి వ్రాస్తున్నాను.** కావున ఈ లేఖను మరియు దీనిలో విషయాలను, నేను వ్రాస్తున్న విధానము, ఉద్దేశ్యపు ఆత్మను నీవు గ్రహించవలెనని కోరుచున్నాను. నీవు నీ యొక్క తప్పిదములను అనగా బహిరంగముగా నీవు చేసిన మోసములు మరియు తిట్లు అవన్నింటికీ మారుమనస్సు పొంది సరిచేసుకున్నావు. కావున అవన్నియూ క్షమించబడ్డాయి. అయితే ఈ లేఖ ఆ విషయాలకు సంబంధించినది మాత్రము కాదు గాని నీ యొక్క అట్టి విధమైన అనేక బలహీనతలు పదే పదే బయలుపరచబడుటకు అసలు కారణమేమిటో అని తెలియచేస్తున్నాను.

ఇప్పుడు నేను మీకు వ్రాస్తున్నటువంటి ఈ విషయములన్నియూ కూడా **మీ యొక్క ఆత్మ సంబంధమైన స్థితి ఏమిటో** మరియు ప్రస్తుతం మీకు ఏమి అవసరమో వ్రాస్తున్నాను. నీవు నీ యొక్క ఆత్మ సంబంధమైన సమస్యములు ఏమిటో గుర్తించి **నీ బలహీనతలకు కారణమేమిటో తెలుసుకొని, ఆగి, ఆలోచించి వాటిని శుద్ధీకరించకొనవలసి యున్నావు** నీవు అలా చేయ వలెనని ప్రభు దేవుడు అలా కోరుచున్నాడు. **నీ జీవితములో ఇది అవసరము** గనుక ఈ విషయము నేను నీకు ఎత్తి చూపిస్తున్నాను. అయితే నిన్ను ఈ యొక్క పరిచర్య నుండి బయటకు తోసివేయవలెనని ఈ లేఖ ద్వారా నా ఉద్ధేశ్యము కాదు మరియు నీవు నాతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపకూడదని కాదు అలాగే నీవు పుస్తకాలను పంపిణీ చేయకూడదని అర్థము కూడా కాదు కావున దయచేసి ప్రతి కూలముగా ఆలోచించవద్దు మరియు ఇది మీకునూ నాకునూ ఒక వ్యక్తిగతమైనటువంటి సంభాషణగా మాత్రమే ఉంచుతున్నాను అయితే వ్యతిరేఖమైన పరిస్థితులు అభివృద్ధి అయినప్పుడు మాత్రమే దీనిని నేను బయటకు పంపించవచ్చేమో! ప్రభువు మిమ్మును దీవించి మీకు ఆత్మ సంబంధమైన అవసరాలను అందించును గాక.

ఎంతో కాలము ప్రార్ధన చేసి మరియు నీ యొక్క బహిరంగ నేరాలను, మోసాలను మరియు బలహీనతలను లేఖన వెలుగులో పరిశీలించిన తరువాత నేను నీకు ఈ లేఖ వ్రాస్తున్నాను అయితే నిన్ను అభ్యంతర పరచకుండా నీ యొక్క విషయాలను నేను నీకు ఎలా చెప్పాలో అర్థం కావడం లేదు. ఎందుకనగా నీ యొక్క కోపం మొ॥ విషయాలను నేను గ్రహించియున్నాను అయితే అటువంటి బలహీనతలు నూతనముగా జన్మించిన ఒక వ్యక్తి ప్రాణములోపల ప్రతిబింబించలేవు. అనగా మనుష్య కుమారుని ప్రత్యక్షత ద్వారా అక్షయమైన బీజము మూలముగా గాక క్షయమైన బీజము మూలముగా నీవు నీ యొక్క బలహీనతలను నీ యొక్క పాత స్వభావము నుండి మరియు నీ యొక్క గత సంఘశాఖలు లేక మత అనుభవాల నుండి మోసుకొచ్చేసావు.

కావున దయచేసి నేను ఇప్పుడు వ్రాస్తున్న విషయాలను ఆలోచించండి. ఎందుకనగా ఇవి నీ యొక్క బలహీనతలు, లోపాలను సరిపోలుస్తూ లేఖనములనుండి కోట్ చేస్తున్నాను.

1. నీ యొక్క గర్వము, కోపము, ఆగ్రహము, అభ్యంతరములు, ద్వేశము, అసూయ, పగ, కక్ష మరియు అబద్ధములు మొ॥ అన్నీ కూడా నీవు గతములో చేసిన బహిరంగ గొడవలో నిరూపణ అయినవి. లేఖనములు కూడా ఈ విషయములను పరిశోదిస్తున్నవి మరియు దేవుని ప్రవక్త కూడా ఈ విషయములను గూర్చి చెప్పాడు.

★ **<u>ప్రవక్త మాట:</u>** అది సరియే. కలసికట్టుగా, సరిగ్గా నిలిచియుండండి. అనగా ఒక సహోదరుడు, లేక ఒక సహోదరి ఒక చిన్న తప్పిదము చేసారని నీవు తెలుసుకొన్నచో, "ప్రభువా, నాలో ఏ విధమైనటువంటి కక్ష అభివృద్ధి చెందనీయుకుము ఎందుకనగా అది అతనిని ప్రభావము చేస్తుంది... అప్పుడు ఆ స్వభావము నా జీవితములో నుండి క్రీస్తును బయటకు తీసివేస్తుంది." ఆ యొక్క పగ, అసూయ మరియు ద్వేషము అనేటటువంటి విషయము నీ నుండి పరిశుద్ధాత్మను దూరముగా తోలివేస్తుంది. అది ఆయనను ఈ ఆలయము నుండి దూరముగా తోలివేస్తుంది. అది దేవుని యొక్క ఆత్మను చంపివేస్తుంది లేక ఇచ్చట నుండి దూరముగా తోలివేస్తుంది మరియు మీ యొక్క కాపరిని గాయపరుస్తుంది. అది సమస్తమును చేస్తుంది చూచారా? (దేవుని మర్మమైయున్న క్రీస్తు బయలుపరచబడెను-63-0728).

***మత్తయి 7:17-18 <అలాగుననే ప్రతి మంచి చెట్టు మంచి ఫలములు ఫలించును, పనికిమాలిన చెట్టు కాని ఫలములు ఫలించును. మంచి చెట్టు కాని ఫలములు ఫలింపనేరదు, పనికిమాలిన చెట్టు మంచి ఫలములు ఫలింపనేరదు.>***

2. నీవు చాలా సార్లు ఒప్పుకొన్న నీ యొక్క బలహీనతలే నీవు మనుష్య కుమారుని ప్రత్యక్షత ద్వారా తిరిగి జన్మించ లేదని చూపించుచున్నది.

## <u>3. కోపము, ఆగ్రహము, గొడవలు మరియు పోరాటములు:</u>

*ప్రసంగి 7:9 : ఆత్ర పడి కోపపడవద్దు; బుద్ధిహీనుల అంతరింద్రియములందు కోపము సుఖనివాసము చేయును.*

***యాకోబు 3:13-16 : మీలో జ్ఞాన వివేకములు గలవాడెవడు? వాడు జ్ఞానముతోకూడిన సాత్వికముకలవాడై, తన యోగ్య ప్రవర్తనవలన తన క్రియలను కనుపరచవలెను. అయితే మీ హృదయములలో సహింపవలనికాని మత్సరమును వివాదమును ఉంచుకొనినవారైతే అతిశయపడవద్దు, సత్యమునకు విరోధముగా అబద్ధమాడవద్దు. ఈ జ్ఞానముపైనుండి దిగివచ్చునదికాక భూసంబంధమైనదియు ప్రకృతిసంబంధమైనదియు దయ్యముల జ్ఞానము వంటిదియునైయున్నది.***

## <u>ఇంకనూ అహంభావము, చిరాకు ఉన్నచో నీవు తిరిగి జన్మించలేదు:</u>

★ **<u>ప్రవక్త మాట:</u>** ఇంకనూ చిర్రాబుస్సులాడుట అహంభావముతో నుండుట మరియు నిన్ను గూర్చి ఎవరో ఒకరు ఒక చెడ్డ మాట పలికిన వెంటనే నీవు వారితో గొడవ పడుటకు సిద్ధమవుట మొ॥ నీలో ఉన్నప్పుడు **నీవు దేవుని ఆత్మ ద్వారా జన్మించావా?** లేదు. దేవుని యొక్క ఆత్మ అలా చేయలేదు... దేవుని యొక్క ఆత్మ అనేది దీనమైనది, సాత్వీకమైనది, తియ్యనైనది దీర్ఘకాలం సహిస్తుంది. దేవుడంటే అదియే. ప్రేమించుట, దయచూపుట, క్షమించుట అదియే దేవుని యొక్క ఆత్మ. ఓ, అవును. (నీవు తప్పక తిరిగి జన్మించవలెను-61-1231ఉ॥).

## <u>నూతన జన్మ అనేది పగను, జగడాన్ని తీసివేస్తుంది</u>

★ **<u>ప్రవక్త మాట:</u>** ....సంఘములో సభ్యత్వం తీసుకొని ఆ యొక్క గొప్ప ఆత్మ సంబంధమైన జన్మను నిర్లక్షం చేసినచో... "ఒక మనిషి దేవుని యొక్క ఆత్మ మూలముగా కొత్తగా జన్మించనిచో అతడు దేవుని రాజ్యములో ప్రవేశింపలేడు."....... అయితే, "సహోదరులు బ్రాన్‌హాం గారూ... నేను ఇంకనూ పగ మరియు జగడాలను కలిగియున్నాను అని నీవు చెప్పవచ్చు..." (దక్షిణ దేశపు రాణి 57-0614).

## నూతన జన్మ-కోపం పోతుంది-ప్రతీ ఒక్కరినీ ప్రేమిస్తావు

✶ **ప్రవక్త మాట:** ... నూతనముగా జన్మించి ఉండి, పిమ్మట నాలోనుండి కోపం పోవటం అది చాలా కష్ట తరమైన విషయం అని నీవు చెప్పినచో... మనుషులైన మీరు... మీరు దేవుని యొక్క ఆత్మ ద్వారా తిరిగి జన్మించిన పిమ్మట, మీరు అందరినీ ప్రేమిస్తారు (మీరు తప్పక తిరిగి జన్మించవలెను 61-1231ఉ॥).

## 4.ద్వేషము:

***1 యోహాను 3:15 తన సహోదరుని ద్వేషించువాడు నరహంతకుడు; ఏ నరహంతకునియందును నిత్యజీవముండదని మీరెరుగుదురు.***

## నూతన జన్మ-పగ, కోపం, ద్వేషము, పోటీ, జగడం అన్నియూ పోవును

✶ **ప్రవక్త మాట:**... నీవు నీ లోపల దేవునిని పొందుకొనియున్నావు... నీ యొక్క పాత స్వభావము చనిపోయినది... నీవు నూతనముగా జన్మించినప్పుడు మీ యొక్క భౌతికమైన స్వభావము చనిపోయినది... మరియు దేవుడు నూతన స్వభావముతో వచ్చియున్నాడు. అప్పుడు ప్రేమ, సంతోషం, సమాధానం, దీర్ఘశాంతము, మంచితనము, శాంతి, సహనం మరియు సాత్వీకము మరియు సహోదర ప్రేమ మొ॥ అన్నియూ లోనికి ప్రవేశించినవి; మరియు పిమ్మట పగ, కోపం, ద్వేషము, పోటీ, జగడం వీటి స్థానములో ఆత్మ ఫలములు వచ్చును అనగా నీవు మరణములో నుండి జీవములోనికి దాటియున్నావు.(హెబ్రీయులకు 6వ అధ్యాయము-57-0908 సా॥).

## 5. అబద్ధపు నాలుక

***ప్రకటన 2:2 నీ క్రియలను నీ కష్టమును నీ సహనమును నేనెరుగుదును? నీవు దుష్టులను సహింపలేవనియు, అపొస్తలులు కాకయే తాము అపొస్తలులమని చెప్పుకొను వారిని పరీక్షించి వారు అబద్ధికులని నీవు కనగొంటివనియు....***

***1తిమోతి 3:8 ఆలాగుననే పరిచారకులు మాన్యులైయుండి, ద్విమనస్కులును, మిగులు మద్యపానాసక్తులును, దుర్లాభము నపేక్షించువారునైయుండక.***

***కీర్తనలు 101:7 మోసము చేయువాడు నా యింట నివసింపరాదు అబద్ధములాడువాడు నా కన్నులయెదుట నిలువడు.***

***ప్రకటన 22:15 కుక్కలను మాంత్రికులును వ్యభిచారులును నరహంతకులును విగ్రహారాధకులును అబద్ధమును ప్రేమించి జరిగించు ప్రతివాడును వెలుపటనుందురు.***

## నీవు అబద్ధాలు చెప్పచున్నావు ఎందుకనగా నీవు తిరిగి జన్మించలేదు గనుక :

✶ **ప్రవక్త మాట:** ... నీవు అబద్ధం ఆడుచున్నావు, దొంగతనం చేయుచున్నావు, మోసం చేయుచున్నావు మరియు పొగత్రాగుచున్నావు మరియు అన్నీ చేయుచూ నిన్ను నీవుగా క్రైస్తవునిగా పిలుచుకొనుచున్నావు. అవన్నియూ నీవు ఎందుకు చేయుచున్నావు అనగా నీవు తిరిగి జన్మించలేదు గనుక. అది సరియే అది చూపించుచున్నదేమనగా అట్టి రకమైన జీవితాన్ని నీవు ఫలిస్తున్నావు. యేసు చెప్పెను, వారి ఫలముల వలన మీరు వారిని తెలుసుకొందురు... అయితే నీవు కేవలం మత భక్తి కలిగిన వాడివలె ఉన్నావు గాని రక్షణను మాత్రం కలిగిలేవు. (క్షమింపబడని పాపము 54-1024).

## తిరిగి జన్మించానని చెప్పకొనుచూ మోసం చేయటం మరియు అబద్ధాలు ఆడటం :

✶ **ప్రవక్త మాట:** ... మనము ఆలోచిస్తూ ఉంటాము... మంచిది, మనము నూతనముగా జన్మించినచో అప్పుడు మనము సంతోషిస్తాము మరియు ఉత్సహిస్తాము మరియు భాషలతో మాట్లాడుతాము లేదా దేవునిని ఏదో మార్గము ద్వారా ప్రదర్శిస్తాము

అయితే... అది మాత్రమునే కాదు ఇప్పుడు, మనము కొంతమంది ప్రజలను చూస్తుంటాము వారు ఎగురుతారు, ధ్వని చేస్తారు, నాట్యమాడుతారు, అయితే వారు అబద్ధం దొంగతనం చేస్తూ మోసం కూడా చేస్తారు మరియు అటువంటివన్నియూ చేస్తారు... అయితే ఆయన మాట్లాడుచున్నది దానిని గూర్చి మాత్రం కాదు (నీవు తప్పక తిరిగి జన్మించవలెను 58-0609 బి).

## నూతన జన్మ-కోపమును మార్చి వేస్తుంది-అబద్ధాలు ఆడటం ఆపేస్తారు:

✶ **ప్రవక్త మాట:** ... ఆయన నీ యొక్క కోపమును మార్చివేస్తాడు మరియు నీవు ఒక మంచి, తియ్యనైన, దీనమైన వ్యక్తిగా మారిపోతావు. **ఆయన నిన్ను అబద్ధములు ఆడుట నుండి ఆపివేసి సత్యమును చెప్పేటట్టుగా తయారు చేస్తాడు...** లోకము ద్వారా నీకు వచ్చిన లేదా నీవు కలిగి ఉన్న జీవమును... అది మృతము కావలసియున్నది అప్పుడు క్రీస్తు నీలో జన్మిస్తాడు. మోసపోకు క్రీస్తు నీలోపల జీవించనిచో అనగా నూతన జన్మ ద్వారా ఆయన నీ సమస్త స్వభావాన్ని, వైఖరిని మార్చనిచో అప్పుడు నీవు నశించినవాడివే (యోహెూవా యీరే 58-0127)

## అబద్ధము చెప్పకొనుచూ-తిరిగి జన్మించానని చెప్పకోవడం- నీలో ఏదో ఒక తప్పిదము ఉన్నది :

✶ **ప్రవక్త మాట:**... ఓ, సహోదరుడా, నీవు పరిశుద్ధాత్మను పొందుకోవాలని కోరుకొనుచున్నావు అయితే నీవు వేదిక వద్దకు వెళ్లి మహిమ, మహిమ, మహిమ, మహిమ, మహిమ, అని చెప్పుచూ భాషలతో మాట్లాడవచ్చు ఉహ్ ఉహ్-- పిమ్మట నీవు వెనుకకు వెళ్లి అటువంటి దొంగతనము, అబద్ధము ఆ పాత జీవితమే జీవిస్తూవుంటే? మరియు వారు యేసు క్రీస్తు నామములో బాప్తిస్మము నీవు తీసుకొన్నావు కదా అని నీతో చెప్పినప్పుడు, "అది ఒక మూఢత్వము" మరియు నీవు తిరిగి జన్మించానని, వాక్యమనే నీటి ద్వారా కడగబడ్డానని చెప్పకోవడం? ఎక్కడో ఏదో నీలో తప్పిదం ఉన్నది చూచారా? (మీరు తప్పక తిరిగి జన్మించవలెను 61-1231ఉ॥).

## 6. గర్వము మరియు అహంభావము:

***సామెతలు 8:13*** *యెహెూవాయందు భయభక్తులు గలిగియుండుట చెడుతనము నసహ్యించుకొనుటయే. గర్వము అహంకారము దుర్మార్గత కుటిలమైన మాటలు నాకు అసహ్యములు.*

***సామెతలు 4:24*** *మూర్ఖపు మాటలు నోటికి రానియ్యకుము పెదవులనుండి కుటిలమైన మాటలు రానియ్యకుము.*

*గమనిక : సామెతలు 16:5 మరియు సామెతలు 18 అధ్యాయము కూడా చూడుము.*

## గర్వము పోవలసియున్నది పిమ్మట నూతన జన్మ

✶ **ప్రవక్త మాట:** ఆయనలో నుండి సమస్త గర్వము బయటకు పోవలసియున్నది సమస్త మొండి లక్షణము బయటకు పోవలసియున్నది. అప్పుడు నూతన జీవము ఖచ్చితముగా వస్తుంది నేను మీకు చెప్పచున్నదేమనగా అప్పుడు నూతన జన్మ రావటానికి అది రహదారి మీదనున్నది. (ఒత్తిడిని విడిచిపెట్టుట 62-0622 బి).

## 7.అసూయ:

***పరమగీతము 8:6*** *<ప్రేమ మరణమంత బలవంతమైనది ఈర్ష్య పాతాళమంత కఠోరమైనది దాని జ్వాలలు అగ్ని జ్వాలా సమములు అది యెహెూవా పుట్టించు జ్వాల నీ హృదయముమీద నన్ను నామాక్షరముగా ఉంచుము నీ భుజమునకు నామాక్షరముగా నన్నుంచుము.>*

## అసూయ- నీవు పరిశుద్ధాత్మను కలిగిలేవు

★ **<u>ప్రవక్త మాట:</u>** ... మరియు పరిశుద్ధాత్మ ఒక విషయము చేయుటకు ఆశించినప్పుడు మరియు ఒక విషయమును చులకన చేయుటము మరియు ఒక విషయము గొప్ప చేయటము మొ॥ ప్రజల మధ్య అసూయలు ప్రారంభమగుతాయి దాని అర్థమేమనగా వారు పరిశుద్ధాత్మను కలిగిలేరు. (ఒక క్రైస్తవుని యొక్క జీవితమును మలచుటకు ఏమి కారణమవుతుంది 57-0113).

## <u>పరిశుద్ధాత్మలోనికి వచ్చి కోపము, అతికోపము, అసూయ, విరోధమును బయటకు నెట్టివేయును:</u>

★ **<u>ప్రవక్త మాట:</u>**... లోనికి వచ్చునది పరిశుద్ధాత్మ. ఆయన ఆ స్థానమును తీసుకుంటాడు. ఆయన ఆ యొక్క సమస్త విరోధము, చేదు రాళ్లను లాగివేస్తాడు మరియు ఆ ప్రాచీన కోపము, అతికోపము, అసూయ మరియు **లోకము కొరకు మరియు లోక విషయాల కొరకు ప్రేమను నీలోపల నుండి తీసివేస్తాడు** అప్పుడు నీవు ఒక నూతన సృష్టివి. (దేవుని తన వాక్యమును నిలబెట్టుకొంటాడు 57-0407ఉ॥).

## <u>8. అభ్యంతరములు :</u>

***మత్తయి 18:6-7 నాయందు విశ్వాసమందు ఈ చిన్న వారిలో ఒకనిని అభ్యంతరపరచువాడెవడో, వాడు మెడకు పెద్ద తిరుగటిరాయి కట్టబడినవాడై మిక్కిలి లోతైన సముద్రములో ముంచి వేయబడుట వానికి మేలు. అభ్యంతరములవలన లోకమునకు శ్రమ; అభ్యంతరములు రాక తప్పవు గాని, యెవనివలన అభ్యంతరము వచ్చునో ఆ మనుష్యునికి శ్రమ.***

***గమనిక*** *: మత్తయి 18:15-18 వరకు కూడా చూడుము.*

9. **కావును వాట్సన్ సోదరుడా** ఈ యొక్క విషయలన్నింటినీ చూచినప్పుడు **నీవు మనుష్య కుమారుని యొక్క ప్రత్యక్షతను కలిగి లేవు** మరియు నీవు తిరిగి జన్మించలేదు.

***మత్తయి 16:18 మరియు నీవు పేతురువు; ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళలోకద్వారములు దానియెదుట నిలువనేరవని నేను నీతో చెప్పుచున్నాను.***

10. సహోదరుడా, నేను ఇప్పుడు పైన చూపించిన నీ యొక్క బలహీనతలన్నియూ మిగతా అనేకమైన బలహీనతలు కూడా నీ యొక్క జీవితములో స్పష్టముగా ప్రదర్శించబడినవి దేవుడు నీ యొద్దకు ఒక వర్తమానమును పంపించాడు అయితే నీవు చాలా బలముగా ప్రయత్నించినప్పటికీ నీవు ఈ యొక్క వర్తమానమునకు విధేయతను చూపించలేకపోయావు. మరియు నీ బలహీనతలన్నింటినీ నీవు నీ యొక్క బహిరంగ గొడవలో ప్రదర్శించావు.

***మత్తయి 5:11-12 నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి హింసించి మీమీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు మీరు ధన్యులు. సంతోషించి ఆనందించుడి, పరలోకమందు మీ ఫలము అధికమగును. ఈలాగున వారు మీకు పూర్వమందుండి ప్రవక్తలను హింసించిరి.***

11. <u>నీవు మనుష్య కుమారుని యొక్క ప్రత్యక్షతను పొందుకొనలేకపోయావు గనుక నీవు తిరిగి జన్మించలేదు కావును ఇతరులను తిరిగి జన్మించే అనుభవములోనికి నీవు నడిపించలేవు.</u> కావున నీవు కాపరత్వము చేసిన అనేకమైన సంఘాలను నీ యొక్క బలహీనతలైన అహంకారము మరియు గర్వము ద్వారా నాశనము చేశావు.

12. నీవు నూతనముగా జన్మించకుండగానే మనుష్య కుమారుని యొక్క ప్రత్యక్షత, ప్రభు యొక్క రాకడ మరియు ముద్రలు యొక్క మహా గొప్ప ప్రత్యక్షత మొ॥ వాటిని ప్రసంగించుటకు ప్రయత్నించావు అయితే పాతాళ లోక ద్వారాములు నిన్ను జయించినవి ఈ విషయము నీ బహిరంగ గొడవ ద్వారా బయలుపరుచుకొన్నావు. నీవు ఈ యొక్క క్రీస్తు పరిచర్య క్రింద ఉండి, ప్రవక్త వర్తమానము క్రింద ఉండి పిమ్మట E.O.D.H పరిచర్య క్రింద ఉండి ప్రసంగాలు చేస్తూ, పుస్తకాలను పంపిణీ

చేస్తూ మరియు నీవు నీ యొక్క గత లేఖలలో చెప్పిన రీతిగా వీటన్నింటి విషయములో మంచి పనినే చేశావు అయితే ఇవన్నియూ నీ జీవితములో నీకు అవసరమైనటువంటి దానిని మాత్రము నీకు వివరించలేవు అదేమనగా **"నీవు తప్పక తిరిగి జన్మించవలెను" యోహాను 3:3-5**

13.ఈ యొక్క ప్రభువు యొక్క వర్తమానము తరువాత నీవు నీ యొక్క బలహీనతలన్నింటినీ అనగా నీ కోపము అహంభావము నా మీదకి ప్రయోగించగలవు. నీవు నా ఈ లేఖ తరువాత నా మీదికి నీవు ప్రయోగించబోయే లేఖలే నేను ఇప్పుడు నీ గూర్చి ఇచ్చిన తీర్పు వివేచన అనేది సత్యము అని నిరూపణ అగును అయితే దేవుని యొక్క వాక్యము నిన్ను హెచ్చరిస్తుంది.

14. నీ యొక్క సహ సేవకునిగా నీకు నేను హెచ్చరిస్తున్నదేమనగా నీవు ఒక అబద్ధమును నమ్మునట్లు దేవుడు నీకు ఒక భ్రమపరుచు ఆత్మను పంపవచ్చు. పిమ్మట ఆ అబద్ధమునే నమ్ముచూ నాశనమైపోవచ్చు కూడా కావున నీవు దేవుని యెదుట నీ **హృదయమును తగ్గించుకొని ప్రార్థనలోనూ మరియు ఉపవాసములోనూ గడిపి నూతనముగా జన్మించడానికి దేవుని నుండి కృప పొందుకొనవలసినదిగి** హెచ్చరిస్తున్నాను.

***1వ పేతురు 1:23 మీరు క్షయబీజమునుండి కాక, శాశ్వతమగు జీవముగల దేవుని వాక్య మూలముగా అక్షయబీజమునుండి పుట్టింపబడినవారు గనుక నిష్కపటమైన సహోదర ప్రేమ కలుగునట్లు, మీరు సత్యమునకు విధేయులవుటచేత మీ మనస్సులను పవిత్రపరచుకొనిన వారైయుండి, యొకనినొకడు హృదయపూర్వకముగాను మిక్కటముగాను ప్రేమించుడి.***

## నూతన జన్మను గూర్చి ప్రవక్త యొక్క ఇతర మాటలను కూడా చదువుము.

## నూతన జన్మ- కోపము మార్పుచెందినది

★ **ప్రవక్త మాట:** ఓ, క్రీస్తు, ఈ రాత్రి కాల సమయములో నేను ఒప్పించబడినదేమనగా, ఒక వ్యక్తి క్రొత్తగా జన్మించితేగానీ, ఆయన యొక్క సమస్త స్వభావము మారితేనే గానీ ఆయన యొక్క సమస్త బాహ్య రూపము అనగా అతికోపము, క్రీస్తు వైపుగా బేధము లేకపోవడం అనగా ఆమెను దీనముగా చేసి మార్పు చేయటం మరియు తియ్యనైన స్వభావానికి మార్చటం దేవుడు నడిపించే స్థలానికి తీసుకొని రావటం... (ప్రేమ 56-0726).

## నూతన జన్మ- అతి కోపము పోయినది, మృదువుగా ఉండుట మరియు ప్రేమగా ఉండుట మొ॥

★ **ప్రవక్త మాట:** ఇది జరుగునప్పుడు... నీలోపలకి వచ్చిన ఆత్మను కనుగొనెదవు, అది నూతన జన్మ నుండి వచ్చినది... అప్పుడు నీవు ఆత్మ యొక్క ఫలాన్ని ఫలించెదవు. అయితే ఆత్మ ఫలమేమనగా ప్రేమ, సంతోషం, సమాధానం, విశ్వాసము, దీర్ఘశాంతము, సాత్వీకము, మంచితనము, సహనము మొ॥ కావున ఇక నీకు కోపము ఉండదు. ఓ, అయితే నీవు దానిని పొందుకొన్నప్పుడు నీలోనున్న పరిశుద్ధాత్మ దూరముగా వెళ్లిపోతుంది. చూచారా? (నీ జీవితము సువార్తకుయోగ్యముగానున్నదా63-0630సా॥).

## ఏదో ఒకటి జరిగినది- నీ యొక్క సమస్త అసూయను మరియు చేదు అనుభవాన్ని తీసివేయును.

★ **ప్రవక్త మాట:**... ఏదో ఒకటి జరిగినది ఇచ్చట ఏదో ఒకటి సంభవించినది. ఇచ్చట ఆ యొక్క సమస్త ప్రాచీన అసూయ చేదు అనుభవము మరియు దుష్టత్వము తీసివేయబడినది మరియు అటువంటి సమస్తమును తీసివేయబడినది కావున ఇప్పుడు నేను ఆయనను రాత్రి పగలు సరిగ్గా ప్రేమించెదను. (దేవుడు తన వాక్యమును కాపాడుకొనును 57-0407 ఉ॥).

## ప్రజలు వారి యొక్క అనుభవాల మీద ఆధారపడతారు అయితే వారు తిరిగి జన్మించలేదని వారి ఫలములే వారిని నిరూపిస్తాయి.

★ **ప్రవక్త మాట:**... ప్రకృతి యొక్క నియమమేదనగా ఏ యొక్క విత్తనమైననూ అది మరలా మొలకెత్తడానికి మొట్టమొదటిగా అది చనిపోవలసియున్నది. కావున మరలా మనము జన్మించడానికి మొట్టమొదటిగా మనము చనిపోవలసియున్నదని మనము గ్రహించాము. మరియు అనేకమైనవి, ప్రభువు, ఈ దినమున... వారు కలిగియున్న కొన్ని రకాలైన అనుభవాలమీద ఆధారపడుచున్నారు. మరియు వారు తిరిగి జన్మించామని చెప్పుకొనుచున్నారు. అయితే వారు వారి యొక్క చెడ్డ చెట్టుకు కాసే జీవితపు ఫలాలను బట్టి వారిని గుర్తించ వచ్చు. ( మీరు తప్పక తిరిగి జన్మించవలెను 61-1231 ఉ॥).

## నీవు ఫలించే ఫలాలు అనేవి నీవు తిరిగి జన్మించిన క్రైస్తవుడవని నిరూపణ అగుచున్నది.

★ **ప్రవక్త మాట:** ... మరియు నీవు తిరిగి జన్మించిన పిదప నీవు ఫలించే ఫలాలను బట్టియే నీవు క్రైస్తవునవని నిరూపణయగుచున్నది... వారి ఫలముల వలన మీరు వారిని తెలుసుకొందురు... అదియే నిరూపణ. ( నీవు తప్పక తిరిగిజన్మించవలెను 61-1231 ఉ॥ ).

## మనము తప్పక తిరిగి జన్మించవలెను ఎందుకనగా పాపములో జన్మించాము మరియు అబద్ధాలు చెప్పకుంటూ లోకములోనికి అడుగుపెట్టాము:

★ **ప్రవక్త మాట:** ... మనము మరలా జన్మించవలసిన అవసరత ఎందుకనగా మనమందరమూ పాపములోనే జన్మించామని పరిశుద్ధ గ్రంథము చెప్పుచున్నది. మరియు మనము అతి క్రమములలో రూపించబడి అబద్ధాలాడుతూ ఈ లోకములో అడుగుపెట్టాము. పిమ్మట అది మనకు చెప్పుచున్నదేమనగా మన యొక్క స్వభావము పాపముతోనే ప్రారంభమైనదని... అతని యొక్క పుట్టకే అబద్ధము గనుక... ( మీరు తప్పక తిరిగి జన్మించవలెను 61-1231 ఉ॥). **......ఇట్లు.... డాల్టన్ బ్రూస్**

★★★★★★★★

# డాల్టన్ బ్రూస్ గారి 30-12-2013 లేఖకు బ్రదర్ వాట్సన్ గారి ప్రత్యుత్తర ప్రతిస్పందన

### ప్రియ సహో॥ బ్రూస్ గారికి,

యేసుక్రీస్తు నామంలో మీకు వందనములు. మీరు నాకు పంపిచిన నూతన జన్మకు సంబంధించిన లేఖను నేను పొందుకొనియున్నాను మరియు నేను దానిని చదివియున్నాను. అయితే మీరు నాకు తీర్పు తీర్చే ముందుగా మీ యొక్క సేవకులను పరిశీలించుకొనండి. మీరు పంపిన అటువంటి లేఖను నేను నమ్ముటలేదు. ఇటువంటి లేఖలు మీరు నాకు మరల పంపకూడదని ఆశిస్తున్నాను. నీవు నీ యొక్క తప్పుడు తీర్పులు వలన ఎంతోమంది రహదారిమీదనున్నారు మరియు ఎన్నో ఆత్మలు రక్షణ కొరకు రోధిస్తున్నవి.

నేను మీతో పోరాటము చేయదలచుకోలేదు మరియు వాదించదలచుకోలేదు. దేవుని సేవకుడవు అనే గౌరవంతో నేను నీవు నాకు వ్యతిరేకముగా వ్రాసిన అనేక అబద్ధాలను ఒప్పుకొనవలసి వచ్చినది. నీకు వివేచన వరం ఉన్నదని చెప్పుకొనుచూ నీవు

నాకు వ్యతిరేకంగా చాలా విషయాలలో అబద్ధమాడావు. మరియు ఇతరులు నాపైన చేసిన నిరూపింపబడని నిందారోపణలు కూడా చేశావు. అయితే నేను నిన్ను లెక్క చేయను. అయితే నేను మీ యొక్క వర్తమానాలను ప్రేమిస్తాను. మరియు వాటిలో ముందు ముందు కూడా నడుస్తాను. నా గూర్చి నీవు ఎటువంటి ప్రకటన పత్రమునైనా పంపించుకోవచ్చు మరియు నా యొక్క ప్రజలకు కూడా పంపిణీ అయితే వారు నిన్ను నమ్మబోరు. ఎందుకనగా నా యొక్క నిలకడ ఏమిటో వారికి బాగా తెలుసు. ఇప్పటికి మాత్రం ఈ విషయాలతో ముగిస్తున్నాను. .......రోనాల్డ్ వాట్సన్

★★★★★★★★

# రోనాల్డ్ వాట్సన్ గారి ప్రతిస్పందన లేఖకు డాల్టన్ బ్రూస్ గారి ప్రత్యుత్తరము. 02-01-2014

## సహోదరులు వాట్సన్ గారికి వందనములు,

నీ యొక్క ఆత్మ రక్షణ విషయములో నీవు నాకెంతో ప్రశస్తమైనవాడవు. నేను అబద్ధీకుడునని మరియు నీకు వ్యతిరేకముగా అనేక అబద్ధాలు వ్రాసానని మరియు నా యొక్క వివేచన తప్పుడు వివేచనని నీవు నాకు పేరు పెట్టినప్పటికీ నీవు వ్యతిరేకమైన అనేక నేరారోపణలను అనేకమంది నుండి నేను పొందుకొనుట వాస్తవమే. నీవు ఎంతో తప్పుడు వ్యక్తివైయున్నావు. ఎందుకనగా నీకు వ్యతిరేకముగా నేను అనేకమైన నిందారోపణలను పొందుకొనుట వాస్తవం అయినప్పటికీ నా యొక్క సమస్త ప్రదర్శనలు వాటిని ఆధారంగా చేసుకొని చేయలేదు. నేను నీకు వ్రాసిన లేఖ చాలా నిజాయితీగాను మరియు **నీ యొక్క ఆత్మ సంబంధమైన స్థితిని తెలియజేస్తూ చాలా స్వచ్ఛముగా వ్రాసాను.** నేను తీసివ్రాసిన ప్రవక్త మాటలన్నియూ నీ యొక్క బలహీనతలను ఎత్తిచూపుచున్నవి. వాటిని కాలవర్తమానము మరియు పరిశుద్ధగ్రంథ లేఖనాధారంగా పరిశీలించినపుడు అవి నీ జీవితానికి సరిగ్గా సరిపోయినవి. అయితే అటువంటి లేఖలు నేను నీకు పంపకూడదని చెప్పుచూ నీవు దానిని తృణీకరించావు.

నూతన జన్మను గూర్చి వ్రాసిన దీనమైన లేఖలో ఏ ఒక్క నిందలను ప్రయోగించి, నీ మీద వ్రాసానో చెప్పగలవా? నా సహోదరుడా, నీవు నా యొక్క విచారణను (Counsel)తృణీకరించినచో అపుడు ఆత్మసంబంధమైన విచారణను కూడా నీ మీద కొందరు చేసే నేరారోపణలతో మిశ్రితము చేయరాదు గదా. ఎందుకనగా అవి రెండు వేర్వేరు విషయాలు. నీవు నా యొక్క బోధనలను నమ్ముతావని గత లేఖలో వ్రాసావు. మరి నేను నీకు వ్రాసిన విషయంలో అన్ని నా బోధనలే గదా, కావున **నా యొక్క బోధనలను నీవు నమ్ముచూ నా యొక్క లేఖనపూర్వకమైన విచారణ (Counsel)ను ఎలా తృణీకరించగలుగుచున్నావు.** నీవు దేవుని యొక్క వాక్యమును మరియు కాలవర్తమానమును అవిశ్వాసపడుచున్నావు.

నాలోనున్న వివేచన అనేది మరికొన్ని విషయాలతో నీ వద్దకు రాబోవుచున్నది. అపుడు నీ యొక్క స్వంత మనస్సాక్షే నీకు తీర్పునిస్తుంది. పిమ్మట ఈ విషయాలను గూర్చి దెయ్యము నాతో మాట్లాడుతుందా లేక దేవుడు నాతో మాట్లాడుచున్నాడా అనే విషయము నీకు నీవే తెలుసుకుంటావు.

....డాల్టన్ బ్రూస్

★★★★★★★★

# వాట్సన్‌ను గూర్చి మరియు తన పరిచర్యను గూర్చి డాల్టన్ బ్రూస్ గారు బయలుపరుచుట (చివరి సమాధానము)

## అంశము: వాట్సన్ యొక్క సాతాను సంబంధిత శిబిరము.

## సహోదరుడు వాట్సన్ గారికి,

వందనములు, నీ యొక్క గొప్ప శిభిరము వెనుక ఉన్న నిజ ఆధారము అనగా నీ యొక్క సేవకులను ఉజ్జీవింపచేయుట అనగా నీవు చేసిన బహిరంగ గొడవ (మోసం) తరువాత కూడా సంఘాలను మరియు ఇతరులను ఉజ్జీవింపచేయుటకు ప్రయత్నించావు. అయితే నీవు అనేకమైన దృష్ట క్రియలను ప్రదర్శించి వాటిని ఒప్పుకొన్నావు కూడా అయితే నీకు ఒప్పుకోలు లేఖలును నేను ఒక వ్రాయబడిన పత్రమును కలిగియున్నాను. మరియు ఈ విషయాలను పదే పదే చెప్పదలుచోకోలేదు అలా చేయుటకు చాలా గట్టిగా ప్రయత్నించాను. ఆ యొక్క పత్రాలను బయటకు పంపించనని నేను వాగ్ధానము చేసిన రీతిగానే ఎంతమందైతే ఈ యొక్క తగాదాలో సంబంధం కలిగియున్నారో వారికి మాత్రమే పంపిచాను. అది ఇప్పటికీ ఆ రీతిగానే ఉన్నది. అయితే ఒక వేళ బయటకి వెళ్లిందంటే ఆ పరిస్థిని గూర్చి నాకు సంబంధం లేదు ఎందుకనగా నేను చెప్పిన మాదిరిగానే ఆ విషయాలను నా వద్దనే ఉంచుకుంటాను అయితే వాటిని బయటకు పంపించుటకు సరియైన కారణములు లేనంత వరకు నేను పంపించను.

అయితే గుర్తించుకొనుము అదేమనగా నీ బలహీనతలన్నింటినీ నాతో ఒప్పుకొన్న తరువాత నేను ఆ మార్గములోనే నీ యొక్క పరువు ప్రతిష్ఠతలను పునరిద్ధరించవలెనని కోరుకొన్నాను. అదేమనగా నీవు "భారతీయ కాపరిగా" (ఇండియన్ షెపర్డ్) పిలువబడుతూ ఉండడమును గూర్చి నేను ఈ విషయములో చాలా నిజాయితిగా వ్యవహరించాను. అయినప్పటికీ నీకు నీవే చాలా తక్కువ వానిగా భావించుకొని పిమ్మట నీవు గొప్ప గొప్ప సభలకు మరియు శిబిరాలకు వెళ్లి కొంత మంది సేవకులను ప్రోగుచేసుకొని వారు నా యొక్క సలహాలను వినేంత వరకు చూడకన్నా చేసి నీ స్వంత రాజ్యము స్థాపించుకొన్నావు.

నీవు గ్రహించవలసిన మొట్టమొదటి విషయమేమనగా **నీ యొక్క బలహీనతలన్నియూ శుద్ధీకరించబడలేదు ఎందుకనగా నీవు వాటిని ఇంకనూ కలిగి ఉన్నావు గనుక.** అయితే ఆ సమయము నుండే నీవు తిరిగి జన్మించలేదని నీ గూర్చి నాకు బాగా తెలుసు అయినప్పటికీ ఈ విషయము నీకు చెప్పి నిన్ను కలవరపెట్టదలుచుకోలేదు ఎందుకనగా నీవు చాలా కోపిష్టివి మరియు అతికోపము, అహంభావం కలిగిన వ్యక్తివి.

కావున ఈ యొక్క పరిస్థితుల క్రింద నీవు నీ యొక్క సేవకులను మరియు నీ నాయకత్వము క్రింద ఉన్న సంఘాలను నీవు నిజాయితీ పరుడవని చెప్పకొనుచూ గూళ్లు కట్టుకోవడం సరియైనది కాదు. **అయితే నీవు చేసినది దెయ్యము యొక్క ప్రేరేపణ ద్వారా చేశావు. నీలోనున్న అసూయ, నీ యొక్క అధిక వాంచ, నీ యొక్క కోపము, వేగముగా కోపపడే మనస్తత్వము** సహోదరుడు నేసాన్ మరియు సోలమన్ బ్రీత్‌లపై నీ కున్న అతి ద్వేషము వారికి వ్యతిరేఖముగా దానియేలు ఆశీర్వాదముతో నున్న భిన్నమైన బోధకులను పోగుచేసుకొనుటకు కారణమైనది. గతములో నీవు ఏ సహోదరుల విషయములోనైతే తప్పు చేశావో వారితో నీవు ఒప్పుకొన్న నీ యొక్క మారు మనస్సు అనేది **నకిలీ మారుమనస్సు** మరియు నీవు గతకాలాలో ఆ యొక్క అనేక మంది ఆత్మలను గర్వము మరియు అహంభావము ద్వారా చాలా తప్పుగా వారితో వ్యవహరించావు. అయితే ఇప్పుడు అట్టివారిని మరలా నా యొక్క గొడుగు క్రిందకు తీసుకు వచ్చుటకు ప్రయత్నించావు. అయితే ఈ ప్రజలకి వ్యతిరేఖముగా నేను వారిని ద్వేషించుట లేదు గానీ **వారిని ఇప్పటికీ నేను ప్రేమిస్తునే ఉన్నాను.** అయితే వారు ఆశీర్వాదమును మరియు అతని యొక్క భిన్న బోధలను వెంబడించుట అనే తప్పిదాన్ని వారు గుర్తెరిగి నా వద్దకు వచ్చినచో అప్పుడు వారిని చేర్చుకొనగలను. మరియు వారి యొక్క స్థితిగతులను నేను పున:పరిశీలిస్తానని వారికి చెప్పాను. అయితే ఇంతవరకూ నేను వారితో వ్యవహరించలేకపోయాను ఎందుకనగా నీ యొక్క శిబిరాల వలన. అయితే నేను ఇప్పటికీ వారిని గూర్చి ఎదురుచూస్తూ ఉన్నాను. ఎందుకనగా వారు నీ యొక్క శిబిరము యొక్క సత్యాన్ని తెలుసుకొనగలరని. నీ యొక్క శిభిరములు దేవుని నుండి స్థాపించబడినవి కాదు. **మరియు నిన్ను ఎవరైనా వెంబడించుట అనగా అధికమైన వాంఛ, గర్వము, స్వార్థము, అసూయ, ద్వేషము మొ॥ వాటిని కలిగియున్న వేరొక దానియేల్ ఆశీర్వాదమును వెంబడించుటయే అవుతుంది.** అయితే ఈ లక్షణాలు కలిగియున్న వ్యక్తి తన క్రింద ఉన్న వారిని తిరిగి జన్మింపచేయలేడు.

నీవు నీ యొక్క మార్గమును మరియు నీ యొక్క సాతాను సంబంధమైన శిభిరమును నీవు మార్చుకోలేనిచో నేను ఈ

విషయాలను నిన్ను ఎంతమందైతే వెంబడిస్తున్నారో వారందరికీ బయలుపరచాలని కోరుకొనుచున్నాను.

నీ యొక్క శిభిరము యొక్క ముఖ్య ఉద్దేశ్యమేమనగా నీ అనుచరులను పోరాటముతోను మరియు జగడముతోను సహో॥ నేసాన్‌కు మరియు సోలమన్‌లకు విరుద్ధంగా స్థాపించి వారికి వ్యతిరేఖముగా యుద్ధానికి పురిగొలపడమే. నీవు అక్కారణముగా వీరికి ద్వేషిస్తున్నావు. ఎందుకనగా నీవు నీ యొక్క అహంభావము మరియు అధిక ఉద్రేకము ద్వారా నాశనము చేసిన సంఘాలను పునరుద్ధరించడానికి నేను వీరిని పంపాను గనుక. **అయితే వారు నా యొక్క సూచనల క్రింద విజయము సాధించారు.** అది నీకు మరి ఎక్కువ అసూయను, ద్వేషమును మరియు ఎంతో కష్టాన్ని వారికి విరుద్ధముగా తయారయ్యావు. ఇవన్ని విషయములు నాకు ముందుగానే తెలుసు. నీవు గతములో ఎంతమందైతే నీతో అభ్యంతరములు కలిగి ఉన్నారో వారు ఆ విషయాలను నీతో సరిచేసుకోవాలనేటప్పుడు నీవు వారితో ఎంతో అహంకార స్వభావముతో వ్యవహరించి **వారితో ఒక మృగము వలె ప్రవర్తించావు!** ఇవన్నియూ నీ లేఖల ద్వారానే అర్ధమవుతుంది. అయితే నేను వాటన్నింటినీ నిశ్శబ్దముగా చదువుతూ, ప్రార్ధిస్తూ నీలోపట ఏమున్నదో వివేచిస్తూ వచ్చాను. అయితే నేను ఇది వరకే చెప్పాను మరియు ఇప్పుడు కూడా చెప్పుచున్నాను. **"అదేమనగా నీవు తిరిగి జన్మించలేదు."**

నేను వ్రాసిన నా యొక్క గత లేఖ అనగా "నీవు తప్పక తిరిగి జన్మించవలెను" ప్రకారముగా, కాలవర్తమాన ప్రకారముగా నీవు నీ జీవితములో ప్రదర్శిస్తున్నటువంటి బలహీనతలను తిరిగి జన్మించిన ఏ వ్యక్తి ప్రదర్శించలేడు. **నీవు వేదిక వద్ద ప్రసంగించుటకు అనర్హుడవు.** ఎందుకనగా నీవు నూతన జన్మను ఉత్పత్తి చేయలేవు.

నీవు సహో॥ నేషా కుమార్‌తోనూ మరియు నీ యొక్క విశ్వాసియైన ఫ్రాన్సిస్ తోనూ తగువులాటలు పెట్టుకున్నావు. మరియు నీ యొక్క గర్విష్ఠి శిభిరమునకు నేను మద్ధతు ఇవ్వవలసినదిగా నేను వారి యొక్క తగాదాను పరిశీలించ కుండ గానే, నా నుండి నీవు కోరావు అయితే నేను దీని నుండి దూరముగా నున్నాను ఎందుచేతననగా **నీవు నీ యొక్క శిబిరమును దెయ్యము యొక్క ప్రేరేపణ ద్వారా నిర్మించుకున్నావని నాకు బాగా తెలియును.** మరియు నీవు నేషా కుమార్ విషయములో ఆయనపై అధిక కోపోద్రిక్తుడవై పిచ్చివాడిగా ప్రవర్తించావు. ఎందుకనగా అతడు నీ యొక్క దెయ్యపు శిబిరమునుండి బయటకు వచ్చేశాడు గనుక. పిమ్మట ఆయన నీ యొక్క కుతంత్రములన్నియూ బయలుపరిచాడు. మరియు నీ యొక్క చెడ్డ భాషా పదజాలము మొ॥ వాటిని ఆయన బయలుపరిచాడు. మరియు ఆయన నీ యొక్క వ్యక్తి గత విషయాలైన నీ యొక్క కుటుంబ విషయాలను కూడా నీవు నాతో చెప్పనవి కూడా అతడు నాకు చెప్పాడు. నీ యొక్క విశ్వాసియైన ఫ్రాన్సిస్ పట్ల నీవు ఎంతో భయకంపితుడిగా ఉన్నావు. ఎందుకనగా అతడు నీ యొక్క రహస్యాలను, నీ యొక్క వ్యక్తిగత జీవితమును ప్రజలతో నీవు వ్యవహరించే చెడ్డ తీరును అతడు బయటకు చెప్పేస్తాడేమోనని నీ భయము. నేను నేషా కుమార్‌తోను మరియు ఫ్రాన్సిస్ తోనూ నీకు గల వైరమును పరిశీలించి ముగించాను. అయితే నీ యొక్క దెయ్యపు సంబంధమైన శిబిరముతో నేను నిలువబడలేను.

నీ యొక్క శిభిరము దెయ్యపు శిబిరపు మరియు అది అసూయ, పోటీ, కోపము, మొ॥ వాటితో స్థాపితమైనదని నిరూపించుటకు నేను నీకు మద్ధతును ఇవ్వలేదు. ఎందుకనగా నేను వాక్యముతో నిలిచియున్నాను మరియు ఎంతమందైతే సత్యము కొరకు నిలువబడ్డారో వారందరినీ నాకు విరుద్ధముగా వచ్చుటకు నీవు వారిని ప్రేరేపించావు. పిమ్మట నీ యొక్క నీచమైన, కంపు ఉత్తరాలను వ్రాశావు. అయితే వీటన్నింటి విషయములో నేను సహనముతో ఉన్నాను. మరియు నీ యొక్క దెయ్యపు శిబిరములను గూర్చి నీతో పోరాడి నిన్ను కలవరపెట్టదలుచు కోలేదు! పిమ్మట నీవు నానుండి మరియు ఇతర E.O.D.H సేవకుల నుండి విడిపోయి, స్వతంత్రమైపోయి దూరముగా వెళ్లిపోయావు. నీవు ఎవరిని గూర్చి పరోక్షముగా మాట్లాడుచున్నావో నాకు తెలుసు. నీవు సహో॥ నేసాన్ మరియు సోలమాన్‌లకు వ్యతిరేఖముగా మాట్లాడుచున్నావు. మరియు వారిని నీవు విచారించావు. పిమ్మట వారిపైన అసూయ పడ్డావు. ఎందుకంటే వారు నాకెంతో దగ్గర అయ్యారు గనుక మరియు నీ చెడ్డ విషయాలు నాకు చెప్పారు గనుక. మరియు నీ విషయములో ఊహిస్తున్నదేమనగా నీవు ఒక చెత్త జీవితము జీవిస్తున్నావని మరియు నీవు నీ యొక్క జీవితమును గూర్చి బయటకు రాకుండా చూసుకుంటున్నావు. అయితే నీ యొక్క బలహీతనలన్నియూ నీ యొక్క బహిరంగ గొడవ ద్వారా బహిర్గతమైనవి. నీకు సిగ్గులేదు! అదియును గాక నీ యొక్క అదే మురికి ప్రవర్తన వెళ్లి ఈ యొక్క సేవకులను జయించాలని ప్రయత్నించి వారికన్నా ఎక్కువగా పలుకబడి సాధించాలనుకున్నావు. అయితే నీవు మారుమనస్సు

పొందేంతవరకు ప్రభుతో నీవు అభివృద్ధి చెందలేవు. <u>**మారు మనస్సు పొందు! లేదంటే నశిస్తావు.**</u> E.O.D.H పరిచర్య కోసం నీవు ఎంతో శ్రమించావని డంభములు చెప్పుకుంటున్నావు. అది వాస్తవమే కావచ్చు కాని నీ యొక్క దుష్ట క్రియలతో దానికి సంబంధం లేదు. మరియు నీ మీద ఒక దుష్ట ఆత్మ ఉండి దేవుని యొక్క విశ్వాసనీయమైన సేవకులకు వ్యతిరేఖముగా ప్రయత్నిస్తున్నావు.

ఇటీ వల కాలములో నీవు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు ఒక మోసగాడైన పనివాడి వలె, ఒక నయవంచకునివలె వెళ్లి అక్కడ ఉన్నటువంటి E.O.D.H యొక్క శత్రువులు మరియు భిన్నబోధకులతో నీవు స్నేహితునివలె నటించావు. <u>**అయితే ఆ రాష్ట్రములో నీవు ఎవరికైతే బోధించావో వారు తప్పుడు ప్రజలై యున్నారు. మరియు నీవు అచ్చట ఎవరికైతే వ్యతిరేఖముగా బోధించావో అది కూడా తప్పు!**</u> నీవు చేసినది ఇది ఎంత వేషధారనండి? ఈ విషయము నీకు విరుద్ధముగా ఎవరో చేసిన నింద కాదు గానీ నీవు చేసిన పనులే నాకు వచ్చిన వార్తలు!

చివరిగా నేను చెప్పుచున్నదేమనగా నీవు నీ యొక్క మార్గములను మార్చుకొనకపోయినచో దీనిని మరియు ఇతర లేఖలను సమస్త E.O.D.H సేవకులకు మరి ప్రత్యేకముగా నీ యొక్క సంరక్షణలో నున్న, నీ యొక్క శిభిరము ద్వారా మోసగించబడిన వారికి పంపించబోవుచున్నాను. **నీ క్రింద ఉన్నవారికి మరియు Mr. ఆశీర్వాదము క్రింద ఉన్న వారికంటే మహా దుర్గతి పట్టబోవుచున్నది.** ఎందుకగనా నీ మీద ఉన్న ఆత్మను నిరూపించుటకు నీ యొక్క అవిశ్వాసమే ఒక తార్కాణము మరియు నీవు సత్యమునుండి దూరముగా పోవుచున్నాము. నీవు ఆశీర్వాదము యొక్క కుమారుడ్ని చేర్చుకొనుటకు ప్రయత్నించావు. అయితే ఆ కుక్క మారుమనస్సు పొందినట్టుగా నటించింది. నీవేమో అతనిని క్షమిస్తున్నావు. అయితే ఆ కుక్క ఆశీర్వాదము యొక్క ఆత్మతోనే పనిచేయుచున్నది. **ఇప్పుడు అదే దెయ్యపు ఆత్మ నీ మీద పడినది.** నా స్నేహితుడా జాగ్రత్త! దెయ్యము నిన్ను అభిషేకించింది మరియు **E.O.D.H అనే నామము క్రింద నిన్ను ఒక గొప్ప భిన్న బోధకునిగా అది తయారుచేయుచున్నది. నీ మీద నున్న ఆత్మ నిన్ను శ్రమల కాలమునకు మరియు సాధ్యమైతే నరకమునకు కూడా తీసుకుపోతుంది (నీవు కృప కొరకు మొర్ర పెట్టనిచో).** నీ యొక్క గొప్ప పరిచర్య గురించి మరియు నీయొక్క భిన్నమైన బోధనలు గూర్చి మరియు నీ పరిచర్యను గూర్చి నీవు చెప్పుకునే డంబమును గూర్చి నా దగ్గర చాలా సాక్షాధారాలున్నవి. అవన్నియూ చాలా త్వరలోనే బయలుపరచబడబోవుచున్నవి! **మారుమనస్సు పొందు లేదంటే నశిస్తావు!**

నీవు అనుకొనుచున్నదేమనగా నీ యొక్క ప్రజలను బాగా నాటియున్నావని మరియు నీ యొక్క అబద్ధముల ద్వారా సహో॥ నేషన్‌కు వ్యతిరేకంగా అతడు డబ్బు కొరకు పనిచేసే మనిషి అని నీ యొక్క అబద్ధముతో నిమ్మిస్తున్నావు మరియు నీ యొక్క అబద్ధపు అపొస్తలుని యొక్క పరిచర్యగా చెప్పుకొనుచున్న పౌలు పరిచర్య అపొస్తలుడైన పేతురు పరిచర్యకు విరుద్ధముగా నీవు పౌలువని మరియు నేను పేతురునని ప్రచారము చేస్తున్నావు అయితే నేను పేతురును కాను! నీవు అపొస్తలిక పరిచర్యను కలిగియున్నావని చెప్పుకొనుటలో నీ భావమేమిటో నేను గ్రహించాను **ఎందుకనగా ప్రజలంతా నీకు డబ్బు తెచ్చి ఇవ్వాలని.**

ఇదివరకే నీ వద్ద ముద్రితమై స్టాక్‌లో ఉన్న **E.O.D.H తెలుగు పుస్తకాలన్నింటిని నీవు సహో॥ జాషువా ఎబినేజర్‌కు** పంపించడానికి ఇష్టములేనిచో ఆయన నీకు పంపించిన డబ్బును తిరిగి ఆయనకు పంపివేయుము!

నీవు ఫ్రాన్సిస్‌ను డబ్బుకొరకు కోర్టుకు ఈడ్చావు ఎందుకంటే అతని యొక్క బంధువులు వారి యొక్క డబ్బును అపొస్తలుల పాదముల యొద్ద (నీ పాదముల వద్ద) పెట్టవలెనని నీవు అర్థించావు! సిగ్గులేనివాడా! నీ ఆటలు ఇకముందు కొనసాగవు! నీ యొక్క శిభిరమును సాతాను శిబిరముగా నేను వివేచించిన దానిని తప్పు అని తిరస్కరించుటకు నీ మనస్సాక్షిని నీవు మ్రింగివేసుకుంటేనే అది సాధ్యం. నీవు నేరస్థుడవు మరియు ఆ విషయము నీకు బాగా తెలుసు అయితే నీవు వీటన్నింటినీ తృణీకరిస్తావు **ఎందుకనగా నీ నోటిలో అబద్ధ నాలుక ఉన్నది గనుక. నీవు నాకు వ్యతిరేకముగా అబద్ధాలు ప్రచారము చేస్తావని నేను ఊహిస్తున్నాను** మరియు నా గూర్చి ఆశీర్వాదము గారు ఏ రీతిగానైతే ప్రకటించాడో అనగా నేను ప్రవక్త తరువాత వచ్చిన ఎనిమిదవ వర్తమానికుడనని, క్రీస్తునని అతడు చెప్పిన అబద్ధాల వలే నీవు కూడా చెప్తావేమో! కావున మనము యుద్ధానికి సిద్ధపడదాం! <u>**ఓ మహాగొప్ప వేషధారీ నేను నీతో యుద్ధానికి సిద్ధముగానున్నాను!**</u> నీవు తిరిగి జన్మించలేదు మరియు దేవుని యొక్క ఆత్మను నీవు కలిగిలేవు మరియు నీవు దెయ్యముల చేత వశీకరింపబడియున్నావు. ఎవరి మాటలు నిలువబడతాయో

చూద్దామా. **నీవు క్రీస్తు యొక్క ఆత్మతో పోరాడిగెలువలేవు!**

నీవు ప్రకటించుకొనుచున్న నీ యొక్క కార్యాలయమును గూర్చి మరియు నీ యొక్క భిన్నమైన బోధనల గూర్చి నేను అతిత్వరలో ప్రజలందరికీ బయలుపరచబోవుచున్నాను. **నీవు నీ యొక్క ఖడ్గము తీసుకొని నాతో యుద్ధానికి రా, మనము పోరాటము చేద్దాము.** ఓ వేషధారీ, నీవు ఇంకనూ ఈ యొక్క పరిచర్యను నమ్ముచున్నట్లుగా నటిస్తూ పిమ్మట **ఇండియన్ కాపరిగా** నిన్ను నీవు ప్రకటించుకొనుచు **నీవు ఇంకా E.O.D.H కు చెందిన వాడవుగా ప్రచారము చేసుకొనుచున్నావు** మరి అదే సందర్భములో నీవు స్వతంత్రుడుగా ఉన్నట్లుగా కూడా ప్రకటించుకొన్నావు. **నీవు ఒక అవిశ్వాసివి.** నీవు వాక్యము నుండి దూరముగా ఉన్నంతకాలము నీకు నీవు గానే అనుకోకుండగానే E.O.D.H నుండి బయటకు నెట్టుకున్నట్లే అర్థం. నీవు మారుమనస్సు పొందకపోతే నీకు గుడ్ బై. పిమ్మట **నిన్ను నేను తీర్పులో కలుస్తాను!** ఇప్పుడు, ఇకనుండి **నీ యొక్క విమర్శనా అస్త్రాల లేఖలు నా మీదకు ప్రయోగించగలవు అనగా పోరాటము, నిందలు, అబద్ధాలు మరియు వేషధారణ అనేవే నీ యొక్క యుద్ధవిధానము.**

**నీ మీదనున్నటువంటి ఆత్మ తీవ్రవాద ఆత్మ అని నీకు తెలియదా? ఎందుకనగా నీవు ఆ నేపథ్యము నుండే వచ్చావు. మరియు నీ యొక్క ప్రాచీన తీవ్రవాద ఆత్మతోనే నీవు ఈ కాల వర్తమానములోనికి వచ్చావు. పిమ్మట అదే ఆత్మను E.O.D.H లో కూడా ప్రదర్శిస్తున్నావు.** నీ యొక్క ఆత్మను గతకాలములో నీవు సహో॥ బోయజ్‌తో బహిరంగ గొడవ పడినప్పుడు బయలుపెట్టుకున్నావు పర్యవసానంగా అతడు చనిపోవుటకు విషము త్రాగియున్నాడు పిమ్మట వారి తండ్రి గారిని మరియు కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేసి నీ యొక్క స్వంత కుమార్తెనే ఒక వేశ్య అని తిట్టావు! **నీవు నీ యొక్క ప్రాచీన తీవ్రవాద స్వభావముతో ఉన్న దుష్టుడివి.** నీవు నాకు విరుద్ధముగా మాట్లాడబోవు మాటలన్నీ ఇకనుండి అబద్ధాలే మాట్లాడుతావు. అయితే మనము యుద్ధరంగము మీదకి వెళ్లి యుద్ధము చేద్దాము, కావున ఎవరు జయిస్తారో చూద్దామా మరియు ఎవరు తిరిగి జన్మించారో చూద్దామా మరియు నీ జన్మను గూర్చి నేను చెప్పిన విషయము సత్యము అని తెలియపరచబడుతుంది.

నీవు కయీను వలే నిన్ను వ్యతిరేకించిన వారిని నరహత్య చేయుటకు సిద్ధముగానున్నావు. సహో॥ నేసాన్ మరియు సహో॥ సోలమన్ వీరిద్దరూ నీ ముఖ్య గురియైయున్నారు. ఎందుకనగా **నీ కిరీటాన్ని వాళ్లు ఎత్తుకు పోయారనే నీ బాధ. దేవుడు వీరిని చాలా బలముగా వాడుకొనుచున్నాడు** మరియు భారతదేశంలో నీవు అనేకమంది విశ్వాసుల మధ్య చేసిన అనేక నష్టాలను మరియు కలుషితాలను వారు పునర్నిర్మించారు. అపనిందలు వేసి దాడిచేసే నీ యొక్క భౌతిక యుద్ధోపకరణాలు గూర్చి నేను ఊహించే ఎదురుచూస్తున్నాను అని మరచిపోవద్దు! రా! నేను నిన్ను మేడ మీద నిలబడి బయలుపరుస్తాను! ఆమేన్! ఆమేన్! ఆమేన్! **మారుమనస్సు పొందు. లేదంటే నశిస్తావు!!**

**....డాల్టన్ బ్రూస్**

**గమనిక: మిగతా విషయాలు త్వరలో రాబోవుచున్నవి.**

★★★★★★★★

*తెలుగులోనికి అనువదించి ఆంధ్రరాష్ట్రమంతా పంపిణీ చేయువారు:*

**పాస్టర్: డి. జాషువా ఎబినేజర్**

ప్రభువైన యేసుక్రీస్తు సంఘం. **పాతబొబ్బిలి** (PO),

**విజయనగరం ( జిల్లా)**, Pin: 535 573

**Cell : 9848229505 / 9494238357**

**e-mail: joshua_ebenezer777@yahoo.com**